తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | పెద్దపల్లి | జగిత్యాల | కామారెడ్డి
సోమవారం 06 జూలై 2026
పేజీలు : 8
Follow :




## అమాత్యుల సిఫారసు..

# ఔట్సోర్సింగ్ లో ఉద్యోగాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 5 (జనంసాక్షి)**

ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎప్పుడు వెలుపడతాయా అని ఎదురు చూసే నిరుద్యోగులు ఎందరో ఉన్నారు. నోటిఫికేషన్ వచ్చిన వెంటనే పుస్తకాలతో కుస్తీలు పట్టి మరి పరీక్షలకు సన్నద్ధమవుతుంటారు.. ఇక ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగాలు అంటే ఆన్ లైన్ లో దరఖాస్తులు.. వేళల్లో పోటీ జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు ఇవన్నీ దాటితేనే ఉద్యోగం రాని పరిస్థితి. అయితే దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ అమాత్యుల సిఫారసు లేఖలతో సాధ్యమవుతుంది. ఇటీవల ముగ్గురు వ్యక్తులను ఓ మంత్రి సిఫారసుతో దేవాదాయ శాఖ అధికారులు భర్తీ చేయడంతో నిరుద్యోగ యువత, స్థానికుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది. ఇక్కడికి భక్తులు లక్షల్లో వస్తుంటారు. ఆలయ విస్తరణ కొనసాగుతుండగా భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు. ఆలయంలో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులతో పాటుగా కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ పద్ధతిలో కొంతమందిని అధికారులు గతంలో నియమించుకున్నారు. వీరందరూ వివిధ షిఫ్టుల్లో ఆలయానికి వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పించడంలో నిమగ్నమవుతున్నారు.

**ఉద్యోగాలు లేవంటూనే మంత్రుల సిఫారసుతో..**

రాజన్న ఆలయంలో ఎలాంటి ఉద్యోగాలు లేవంటూ ఓవైపు బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఆలయ అధికారులు మంత్రుల సిఫారసు ఉన్నవారికి ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలు ఇవ్వడం పలు విమర్శకు తావిస్తోంది. వరంగల్ జిల్లాకు చెందిన ఓ మంత్రి ఇచ్చిన సిఫారసు లేఖతో అక్కడి జిల్లాకు చెందిన ముగ్గురిని ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల అనుమతితో నియమించుకున్నట్లు చర్చ కొనసాగుతుంది. మరోవైపు ఉమ్మడి జిల్లాకు చెందిన మరో ఇద్దరు మంత్రులు తమ వారికి ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలు ఇవ్వాలని లేఖలు పంపినట్లు తెలిసింది. మంత్రుల సిఫారసులతో ఆలయ అధికారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉద్యోగుల లో చర్చ జరుగుతుంది.

**జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు**

భక్తులు స్వామి వారికి సమర్పించే నిజ కోడెలను తిప్పాపురం గోశాలలో ఉంచుతార. తిప్పాపూర్ లోని గోశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలు భర్తీ చేసేందుకు గతంలో దరఖాస్తులు ఆహ్వానించడంతో వేలాదిమంది స్థానిక నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ గత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారికి ఉద్యోగాలు అందించారు. అలాంటిది ఇప్పుడు ఎలాంటి ఉద్యోగ ప్రకటన లేకుండా మంత్రుల పైరవీలతో ఉద్యోగాలు ఇవ్వడం తో యువత,స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన నియమించే ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేయాలని స్థానిక యువతకు అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**కమిషనర్ ఆర్డర్ తో ఇద్దరు నియామకం : ఆలయ ఈవో రమాదేవి**

వేములవాడ రాజన్న ఆలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ ఆర్డర్ ద్వారా ఇద్దరినీ అవుట్సోర్సింగ్ ద్వారా నియామకం చేసుకున్నట్టు ఆమె తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

## కరీంనగర్ లో బ్యాడ్మింటన్ టోర్నమెంటును ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

### క్రీడల ద్వారా పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చు..

### కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి..

**కరీంనగర్ అర్బన్, జులై 05 (జనంసాక్షి) :**
క్రీడలలో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని రోజువారీ కార్యకలాపాలను ఉత్సాహంగా చేపట్టగలుగు తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో వివిఎన్ఆర్ బ్యాడ్మింటన్ కపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించారని తద్వారా వారు ఉషారుగా ఉండడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపతారని తెలిపారు. నేడు ప్రపంచంలో చాలామంది క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వాటిలో పాల్గొని చక్కటి జీవితాన్ని వారు అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా యువత క్రీడల పట్ల దృష్టి చారించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని



సూచించారు. ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగాలను సంపాదించారని, ఉత్తమమైన స్థానాలలో స్థిరపడి ఉన్నారని వారు గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఏ సంవత్సరం వివిఎన్ఆర్ బ్యాడ్మింటన్ నిర్వహించడం జరుగుతుందని ప్రతిభ చూపిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ ని కట్ చేసి క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి గుంటపల్లి స్వామి, మాస్టర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ ఆధ్వర్యంలో పులి అశోక్ రెడ్డి కి ఘన సన్మానం

**కరీంనగర్ బ్యూరో, జులై 05 (జనంసాక్షి) :**
కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీ 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు పులి అశోక్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాస్తవ్యులు, ఇటీవల జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక మండలంలో పదవీ విరమణ పొందిన పులి అశోక రెడ్డి ("గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్ – 2") సన్మాన సభ కార్యక్రమానికి రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి గడ్డం మనోహర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, పులి అశోక్ రెడ్డి విద్యాసేవలను కొనియాడారు. ఈ సందర్భంగా 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... పులి అశోక్ రెడ్డి హెడ్మాస్టర్ గా 35 సంవత్సరాల పాటు పిల్లలకి విద్యను అందిస్తూ, ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని కొనియాడుతూ, వారి భవిష్యత్ కాలం ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్న కోరుకున్నారు. అనంతరం అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాలనీ వాసులు హాజరై పులి అశోక్ రెడ్డి సేవలను స్మరించుకొని, ఆయురారోగ్యాలతో మరిన్ని సామాజిక సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ , కాలనీ గ్రంథాలయ అధ్యక్షులు నల్ల గణపతి రెడ్డి, మాజీ ఎంపీపీ కరివేద సింగారెడ్డి, మాజీ సర్పంచ్ గరీపెల్లి సత్యనారాయణ రావు, నలువాల రాజేందర్, హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల ఇంటర్మీడియట్ ప్రవేశాలకు 6న స్పాట్ కౌన్సిలింగ్



**పెద్దపల్లి,జూలై 05(జనంసాక్షి) :** సోషల్ వెల్ఫేర్ గురుకుల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఈనెల 6న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి ఉటూరి శ్రీనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్నటువంటి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మంథని, పెద్దపెల్లి (బాలురు)లో, రామగుండం, మల్లాపూర్, నంది మేడారం,గర్రెపల్లి (బాలికలు) కళాశాలలో మిగిలిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (బైపిసి,ఎంపీసీ,సిఇసి,హెచ్ఈసి) సీట్లకు ఆరో తేదీన (సోమవారం) స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.ఇప్పటికే ప్రవేశ పరీక్షలో ప్రతిభ ద్వారా రెండు విడతల్లో సీట్ల భర్తీ చేయడం జరిగిందని వివరించారు. మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ ను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) మంథనిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రిజిస్ట్రేషన్ ఉంటుందని ఆ తర్వాత స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని వివరించారు. స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే అర్హులైన అభ్యర్థులు సంబంధిత విద్యార్హత ( పదవ తరగతి ఉత్తీర్ణత పత్రం), కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఒరిజనల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ పత్రాలు రెండు సెట్లు,విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్, తల్లిదండ్రుల ఆధార్ కార్డు జిరాక్స్,విద్యార్థి నాలుగు ఫోటోలు తీసుకొని కౌన్సిలింగ్ సెంటర్ కు రాగలరని సూచించారు.

## ముత్తారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన రామగుండం సీపీ..




**ముత్తారం,జులై 05(జనంసాక్షి):** మండలంలోని శాంతిభద్రతలపై సమీక్షించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ గఅంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదివారం ముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ స్టేషన్‌లోని పెండింగ్ కేసులు, సీసీ రిజిస్టర్, పెట్రోలింగ్ రిజిస్టర్,నేర గణాంకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఏసీపి మాడత రమేష్, సీఐ స్వామి ఎస్సై ఎన్ రవికుమార్ తో పాటు స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. “మండలంలో గంజాయి,అక్రమ మద్యం అరికట్టడానికి ప్రత్యేక నిఘా పెట్టాలి.రాత్రి సమయంలో పెట్రోలింగ్ పెంచాలి” అని సూచించారు.స్టేషన్ సౌకర్యాలు స్టేషన్ భవనం, లాకప్, వాహనాలు,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ప్రజలకు స్నేహపూర్వకంగా ఉండాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.శాంతిభద్రతలపై చర్చలు మండలంలో రైతుల సమస్యలు, భూ వివాదాలు, రోడ్డు ప్రమాదాలపై చర్చించారు.చిన్న సమస్యను కూడా నిర్లక్ష్యం చేయవద్దు.సమయానికి స్పందించాలి” అని అన్నారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై జీరో టాలరెన్స్ ఉండాలి. సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా చేయాలి” అని సీపీ ఆదేశించారు. సీపీ ఇచ్చిన సూచనలను అక్షరాలా పాటిస్తామని, మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం రాకుండా చూస్తామని ముత్తారం ఎస్సై హామీ ఇచ్చారు.

## ఆరోపణలు చేసేముందు దాసరి ఉష నిజాలు తెలుసుకొని మాట్లాడాలి - కొంకటి లింగమూర్తి

**పెద్దపల్లి,జూలై 05(జనంసాక్షి) :** ఆరోపణలు చేసేముందు దాసరి ఉషా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని తెలంగాణ రాష్ట్ర గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి అన్నారు.10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచలేదు బడుగు బలహీన వర్గాల పిల్లల గురించి ఆలోచించి డైట్ చార్జీలు పెంచిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నా దక్కింది అన్నారు.మీరు అన్నట్లుగా ఇప్పటికే అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాలల పాఠ్యపుస్తకాల పంపిణీ జరిగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక నెలకు నాలుగు సార్లు చికెన్ రెండుసార్లు మటన్ ఇంకా పోషకాలు అందిస్తున్నారని ఉష విషయాలు తెలుసుకోవాలని అన్నారు 24 /25 లో జీవో 17 తీసుకొచ్చినప్పుడు మేము కోర్టులో కేసు వేసి ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్ బాబు ,అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని మేము కలిసి చిన్న కాంట్రాక్టర్లకు ఇబ్బంది జరుగుతున్నదని డిస్టిక్ యూనిట్ గా ఉన్న టెండర్లు ఒక్కొక్క వసతిగృహానికి టెండర్లను పిలవాలని చాలాసార్లు లెటర్ ఇచ్చి విన్నవించడం జరిగింది చిన్న కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకొని 26/ 27 కు టెండర్లను పిలిచారు. ఏ స్కూలు ఆ స్కూలు టెండర్ ఇచ్చారు ఈ విషయం ఉషా కి తెలవదు



కిరాణా సరుకుల వాళ్ల టెండర్ పెండింగ్లో ఉన్నాయి,అది కూడా వాళ్లు కోర్టుకు పోవడం వలన ప్రభుత్వం మూడు నెలలు వాయిదా వేసింది అన్నారు .

## జూలై 8న అతిథి ఉపాధ్యాయుల నియామకానికి ఇంటర్వ్యూలు

### - కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ అంజలి

**పెద్దపల్లి,జూలై 05(జనంసాక్షి) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి అతిథి ఉపాధ్యాయుల నియామకానికి ఇంటర్వ్యూలు, డెమో నిర్వహించనున్నట్లు మహాత్మా జ్యోతిబా పూలే ఎడ్యుకేషనల్ సొసైటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ అంజలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామకాల ద్వారా పిజిటి, టిజిటి, ఇంగ్లీష్ బయో సైన్స్, మ్యాథ మెటిక్స్, ఫిజిక్స్ ,సోషల్, జువాలజీ, కామర్స్, కెమిస్ట్రీ ,సివిక్స్ ,బోటనీ, ఎకనామిక్స్, బిఎస్సి నర్సింగ్, సబ్జెక్టులకు బోధించడానికి అర్హులైన మహిళ అభ్యర్థులు పీజీ, బీఎడ్ పూర్తి చేసి ఉండాలని, మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 08న ఉదయం 10 గంటలకు తిమ్మాపూర్ మండలంలోని ఎల్.ఎమ్.డి కాలనీలోని జ్యోతిబా పూలే బాలికల పాఠశాలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వార్డుపై మమకారం

### - ప్రజలతో మమేకం!!! - నిరంతరం వార్డ్ అభివృద్దే లక్ష్యం!!!

### - ఏడవ వార్డులో దూసుకుపోతున్న వర ప్రదీప్

### - అన్ని తానై సమస్యల పరిష్కారం



సుల్తానాబాద్,జూలై 05(జనంసాక్షి) : సమస్యల నిలయంగా మారిన ఏడవ వార్డు యాదవ నగర్ అభివృద్ధి తన లక్ష్యమని నిత్యం ప్రజల తో మమేకం అవుతూ అభివృద్ధి పై దృష్టి సారించారు ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్. అసలే వర్షాకాలం కావడంతో వార్డులో ఉన్న పలు సమస్యలను తానే స్వయంగా ఇంటింటికి తిరుగుతూ అడిగి తెలుసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఏడవ వార్డు గత కొంతకాలంగా అపరిష్కృతంగా సమస్యల వలయంగా మారడంతో,త్రాగునీరు,వీధిలైట్లు,రోడ్లు, ప్రజలకు కావలసిన కనీస అవసరాలను తీర్చేందుకు, ఏడవ వార్డుపై తనకున్నటువంటి మమకారాన్ని చాటుకుంటూ నిత్యం ప్రజలతో మమేకం అవుతున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఏడవ వార్డు రూపురేఖలు మారుస్తానని, వర ప్రదీప్ స్పష్టం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో,మున్సిపల్ చైర్మన్ కమిషనర్ ప్రోత్సాహంతో, ఏడవ వార్డును సుందరంగా తీర్చిదిద్దడమే తన అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. వార్డు ప్రజలు ఫోన్ కాల్ చేస్తే చాలు స్పందించి ఒక్క నిమిషంలో మీ ముందుండి అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని హ్యాట్రిక్ ప్రజానేత ఏడవ వార్డు కౌన్సిలర్ వరప్రదీప్ స్పష్టం చేశారు.ఒక్కసారి వార్డు మెంబర్గా, రెండుసార్లు కౌన్సిలర్ గా ఓటమెరుగని నాయకునిగా ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రజా నేతగా మన్ననలను పొందుతున్నాడు. ఇప్పటికే వార్డులో ఉన్నటువంటి కరెంటు సమస్యను పరిష్కారం చేయడమే కాకుండా, త్రాగునీటిపై దృష్టి సారించారు. వర్ష కాల నేపథ్యంలో ప్రజలు వివిధ రోగాల బారిన పడకుండా,పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి,తనదైన శైలిలో దూసుకుపోతున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేస్తున్నారు.



## ఐత్‌రాజుపల్లిలో దారి మైసమ్మ ప్రతిష్ఠాపన

**సుల్తానాబాద్,జూలై 05(జనంసాక్షి) :** మండలంలోని ఐత్రాజుపల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్డరోడ్డు వద్ద దారి మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, పట్నం కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దారిన వెళ్లే వాహనదారులు క్షేమంగా ప్రయాణించాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని, మంచి వర్షాలు కురవాలని సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మైసమ్మ తల్లిని వేడున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, యూనియన్ ప్రతినిధులు,ట్రాక్టర్ డ్రైవర్లు, కార్యవర్గ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఈ సి సభ్యురాలిగా ఎంపికైన డాక్టర్ కోడూరి శ్రీవాణి



ఎలిగేడు,జూలై 05(జనంసాక్షి) : ,మండల కేంద్రానికి చెందిన డాక్టర్ కోడూరి శ్రీవాణి ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఎంపికైనది.డాక్టర్ శ్రీవాణి శాత వాహన యూనివర్సిటీకి ప్రొపెసర్ గా పదవిలో ఉన్నారు .ఎందరో ప్రముఖ ఆర్థిక వేత్తలకు ఈ ప్రతిష్టాత్మక సంస్థలో అనుబంధం ఉన్నది.గ్రామ ప్రతిష్టతను జాతీయ స్థాయిలో నిలబెట్టిన డాక్టర్ శ్రీవాణి కి కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## బి ఆర్ ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



**సుల్తానాబాద్,జూలై 05(జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళుతున్న సందర్భంగా కన్నెపల్లి పంప్ హౌస్ వెళ్లకుండా ఆదివారం,బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి సూర శ్యామ్,మాజీ సర్పంచ్ బోయిన రాజ మల్లయ్య,బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పారుపల్లి గుణపతి,గాజుల అరుణ్,తదితరులను పోలీసులు అక్రమ అరెస్ట్ చేశారు.

## బొడ్రాయి కార్యక్రమంలో పాల్గొన్న దాసరి ఉష



**సుల్తానాబాద్,జూలై 05 (జనంసాక్షి) :** మండలంలోని కధశీబపూర్ గ్రామంలో భూలక్ష్మి మా లక్ష్మి , గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించగా,ప్రతిష్టలోపెద్దపల్లి బిఆర్ఎస్ నాయకురాలు,బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ భూలక్ష్మి మా లక్ష్మి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని.అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ ట్టయ్య,తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షానికి బురదమైన రోడ్డు తీవ్ర ఇబ్బందులు

◆వరి నాట్లను వేసి నిరసన తెలిపిన స్థానికులు

◆మట్టి పోసి తాత్కాలిక మరమ్మత్తులు



**మల్యాల జూలై 5 (జనం సాక్షి)**

వర్షం పడితే ఆదారి గుండా వెళ్లాలంటే వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడాల్సిందే వివరాల్లోకి వెళితే మల్యాల మండలం కేంద్రంలో 8వ వార్డు పెద్దమ్మ వాడ మల్యాల నుండి పెగడపెల్లి వెళ్లే ఆర్అండ్బి దారిలో వర్షం పడ్డప్పుడల్లా రోడ్డంతా బుదదమయంగా మారడంతో ఆ దారిలో వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

**బురదలో వరి నాట్లు నాటి నిరసన**

స్థానిక నాయకుడు దొంతరవేణి శేఖర్ మరియు వార్డు స్థానికులు వర్షానికి రోడ్డంతా బుదదమయంగా మారడంతో కొబ్బరికాయ కొట్టి వరి నాట్లు నాటి నిరసన తెలిపారు.నాయకుడు శేఖర్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా వర్షం పడ్డప్పుడల్లా ఈ రోడ్డు బుదదమయంగా మారుతుందని రోడ్డు మార్గం గుండా వెళ్లే వాహనదారులు,పాదచారులు,స్థానికులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని,గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ ఇంటి వరకు రోడ్డు బాగుంటే ఊరంతా బాగున్నట్టే కాదని మిగతా వార్డులోని సమస్యలను కూడా చూసి పరిష్కరించాలని,ఊరు బాగు కోసం తాము కూడా సహకరిస్తామని తెలిపాడు.





**మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు**

స్థానికుల నిరసనతో స్పందించిన సర్పంచ్ ఈవో వార్డ్ నెంబర్లు రోడ్డును పరిశీలించి మట్టి పోసి తాత్కాలిక మరమ్మత్తులను చేపించారు.తాము కూడా సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్డు గురించి ఆర్ అండ్ బి సంబంధిత అధికారులు తెలియజేశామని జూలై 4వ తేదీన పరిశీలించారని ప్రస్తుతం ప్రజలకి ఇబ్బంది కలగకుండా రోడ్డు పై ఉన్న నీటిని తీసేయించి మోరం పోయించి చదును చేసి తాత్కాలిక మరమ్మత్తులు చేశామని తెలిపారు.



## సుందరగిరిలో ద్విచక్ర వాహనం దొంగతనం

**ఇంటి ముందు నిలిపిన వాహనాన్ని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు..**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ జగదీశ్వర్...**

చిగురుమామిడి జులై05 (జనంసాక్షి):

మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన కుంట గోపాల్ ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలిచ్చినట్లు పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.ఈ సందర్భంగా బాధితుడు గోపాల్ మాట్లాడుతూ కరీంనగర్,హుస్నాబాద్ ప్రధాన రహదారి పక్కన పిట్టల రమేష్ ఇంటి ముందు రాత్రి 9గంటల సమయంలో నిలిపిన ఎచ్ ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనము తెల్లవారె సరికి కనిపించకుండా పోయిందన్నారు.ద్విచక్ర వాహనం దొంగతనం జరిగిన విషయమై చిగురుమామిడి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు అందిందని, ఫిర్యాదు పై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ద్విచక్ర వాహనం ఆచూకీ ఎవరికైనా తెలిసినట్ల యితే వెంటనే 9010998967 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని వారికి తగిన పారితోషకం ఇస్తామని బాధితుడు గోపాల్ తెలిపారు.

## కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు

**రుద్రంగి జూలై 5 (జనం సాక్షి)**

రుద్రంగి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ మానాల క్రాస్ రోడ్ వద్ద తన విధులను నిర్వహిస్తున్న సమయంలో, కుప్ప మహేష్,తండ్రి లక్ష్మీరాజం, నివాసం దేవక్కపేట గ్రామం,భీంగల్ మండలం, నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి పోలీస్ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగడంతో పాటు ఆయన విధుల నిర్వహణకు ఆటంకం కల్పించాడు.ఈ ఘటనకు సంబంధించి సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కేసు నమోదు చేయడం జరిగిందని రుద్రంగి ఎస్ఐ మోతీరాం నాయక్ తెలుపడం జరిగింది.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**వీణవంక జూలై 5 (జనం సాక్షి)**



వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై గడ్డి మందు తాగి పూదరి తిరుపతి మృతి చెందిన విషాద ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..కోర్కల్ గ్రామానికి చెందిన పూదరి తిరుపతి గౌడ్ (55) అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు.ఇదే నెల జులై 1 తేదీన సాయంత్రం గడ్డి మందు సేవించాడు.కుటుంబ సభ్యులు గుర్తించి హుటాహుటిన చికిత్స కొరకు జమ్మికుంట లోని శ్రీ లక్ష్మీనరసింహ ప్రవేట్ హాస్పిటల్ తరలించగా ఆదివారం రోజున చికిత్స పొందుతూ పూదరి తిరుపతి గౌడ్ మృతి చెందాడనీ మృతుడి భార్య పూదరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి ప్రాణాలు కాపాడిన బ్లూ కోర్టు సిబ్బంది

**మల్యాల జూలై 5 (జనం సాక్షి)**



మల్యాల మండల నూకపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఆదివారం రైల్వే ట్రాక్ పక్కన తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉన్న ఒక గుర్తుతెలియని వ్యక్తిని మల్యాల బ్లూ కోర్ట్ సిబ్బంది కాపాడి 108 కు సమాచారం అందించి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయపడిన వ్యక్తి మానసిక స్థితి సరిగ్గా లేదని ప్రాథమికంగా నిర్ధారించారు.

## కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో బిఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం సిగ్గుచేటు..

**కాలేశ్వరం నీళ్లు మండలానికి ఎంతో అవసరమని వెల్లడి**

**బొమ్మనపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల రమేష్ యాదవ్ ఆగ్రహం..**

**చిగురుమామిడి జులై 05 (జనంసాక్షి):**

కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శన సందర్భంగా కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద భారత రాష్ట్ర సమితి కార్యకర్తలను,నాయకులను పోలీసులు అడ్డుకోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ బొమ్మనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల రమేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి కాలేశ్వరం నీళ్లు ఎంతో అవసరం వెంటనే ఈ యొక్క పంపులను స్టార్ట్ చేసి చిగురుమామిడి మండల రైతులకు హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు సాగు,తాగు నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు.శాంతియుత వాతావరణంలో కాలేశ్వరం ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకొని దుర్మార్గంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు.వృధాగా పోతున్న లక్షల క్యూసెక్కుల కాలేశ్వరం నీళ్లు కుట్రలను బిఆర్ఎస్ ఎండ కడుతుంది అన్న భయంతోటి అక్కడికి కాంగ్రెస్ ప్రభుత్వం పోనివ్వటం లేదన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలు బయటపడాలంటే ప్రతి రైతు ప్రాజెక్టును సందర్శించి నిజాలు తెలుసుకోవాలని కోరారు.కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను కలిసినట్లు ఉప సర్పంచ్ హరీష్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ కానుగంటి భూంరెడ్డి,బొమ్మనపల్లి గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల హరీష్ పటేల్,వార్డు సభ్యులు తోట రజిత శ్రీనివాస్ పటేల్,కత్తుల లక్ష్మి,యువజన నాయకులుదేశిని రాజయ్య,కత్తుల ప్రశాంత్ యాదవ్,రైతు సంఘం విభాగం నాయకులు ముత్యాల కొమురయ్య,కొమురయ్య కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## మండి నైట్స్ మరియు స్కై ఫిట్ జిమ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

**పెద్దపల్లి,జూలై 05(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం రంగంపల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మండి నైట్స్ బిర్యానీ సెంటర్, చీకురాయి రోడ్డులో ఏర్పాటు చేసిన స్కై ఫిట్ జిమ్ సెంటర్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## భూషణరావుపేట బిఎల్ఓ ఎస్ఐఆర్ ఎమినేషన్ ఇంటింటి సర్వే లో పాల్గొన్న ఎమ్మార్వో రాజ్ మహమ్మద్



**కథలాపూర్ జూలై 5 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని ప్రజలందరూ బూత్ లెవల్ ఆఫీసర్లు అందజేసిన ఓటరు గణన ఫారాలను సక్రమంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా తిరిగి సంబంధిత బీఎల్వోలకు అందజేయాలని ఆదివారం రోజున భూషణరావుపేట గ్రామంలో బిఎల్ఓ ఎస్ఐఆర్ ఎమినేషన్ ఫారం ఇంటింట సర్వేలో పాల్గొనడం జరిగింది.మండల రెవెన్యూ అధికారి యం.డీ రాజ్ మొహమ్మద్ మరియు జిపిఓ. మండలంలో ఇప్పటికే 98 శాతం గణన ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటి వద్ద ఎవరూ లేకపోవడం వల్ల ఫారం అందని వారు లేదా ఇంకా ఫారం తీసుకోని వారు తమ పరిధిలోని బిఎల్వ ను సంప్రదించి వెంటనే ఫారం పొందాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా ఈ గణన ప్రక్రియ నిర్వహిస్తున్నందున ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా పూర్తి వివరాలతో ఫారాలను నింపాలని పేర్కొన్నారు. ఫారంలో తప్పులు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో ఓటరు జాబితాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. 18 సంవత్సరాలు నిండినప్పటికీ ఓటు హక్కు నమోదు చేసుకోని యువతీ యువకులు బిఎల్వలను సంప్రదించి తమ అర్హతను పరిశీలించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బిఎల్వల సహాయం తీసుకోవాలని, అవసరమైన వివరాలను వారు అందించి ఆన్లైన్లో నమోదు చేస్తారని, చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే ఫారాలను సమర్పించాలని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలన్నారు.

## భార్య వేధింపులతో భర్త ఆత్మహత్య



**ప్రేమ వివాహం చేసుకున్న యువకుడి బలవన్మరణం..**

**భార్యపై కేసు నమోదు**

కరీంనగర్ రూరల్, జులై 05, ( జనం సాక్షి)
ప్రేమ వివాహం చేసుకున్న ఓ యువకుడు భార్య వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.హవేలి కొత్తపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం రాకేష్ (27) 2024లో హైదరాబాద్‌కు చెందిన సంజనా అలియాస్ వర్ష (30)ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. అనంతరం ఇద్దరూ తీగలగుట్టపల్లి సరస్వతి నగర్‌లో నివాసం ఉంటున్నారు.మృతుడి తండ్రి కళ్యాణం రవి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. గత కొంతకాలంగా సంజనా అలియాస్ వర్ష భర్తను తల్లిదండ్రులను కలవకుండా, ఫోన్‌లో మాట్లాడకుండా అడ్డుకోవడంతో పాటు బంగారు ఆభరణాలు తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ మానసికంగా వేధించేది. ఈ వేధింపులను తట్టుకోలేక రాకేష్ శనివారం మధ్యాహ్నం తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ ఫిర్యాదు ఆధారంగా కరీంనగర్ రూరల్ పోలీసులు క్రైమ్ నం.243/2026గా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 108 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గంగపుత్రులను అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని, ( జనంసాక్షి ) :
ఇటీవల మంథని గోదావరి నదిలో గల్లంతై మృతి చెందిన కొమురయ్య మృతదేహాన్ని తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వెలికితీసి, కుటుంబ సభ్యులకు అప్పగించిన గంగపుత్రుల సేవలను కొనియాడుతూ.. బెస్తపల్లి గ్రామంలో గంగపుత్రులను, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాద సమయంలో ఏమాత్రం వెనుకాడకుండా మానవత్వంతో ముందుకు వచ్చి సేవలందించిన గంగపుత్రులు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. వారి సేవా భావం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మంథని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, కొండ్ర లక్ష్మణ్, వార్డు సభ్యుడు కంచు మల్లేష్, తోట్ల రాజు, బొరె తిరుపతి, బొరె రాజేశం, ధర్మాజీ రాజేందర్, మహేష్, సందీప్, గుమ్మడి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

**చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్**



**చిగురుమామిడి జులై05 (జనంసాక్షి):**
మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని,మైనర్లు ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని మైనర్లకు, వాహనాలు ఇవ్వకూడదని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో జరిగే ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా తీవ్రమైన గాయాల పాలు అవుతున్నారని చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ హెచ్చరించారు.తల్లిదండ్రులు మైనర్లకు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలను ఇవ్వద్దని ఎస్సై జగదీశ్వర్ సూచించారు.మైనర్లకు,డ్రైవింగ్ లైసెన్సు లేదని తెలిసి కూడా వాహనం ఇచ్చినట్లయితే వాహనం ఇచ్చిన ఓనర్ పైన కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపడం,తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే శ్రద్ధ కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాలు సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.నిబంధనలకు లోబడి లేకపోతే, చీటింగ్ కేసు నమోదు చేస్తామని,కావున మండల ప్రజలు దీనిని దృష్టిలో పెట్టుకొని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, వాహనాలు ఇచ్చి రోడ్డు ప్రమాదాలకు కారకులు కారాదని,మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతోపాటు జరిమానాలు తప్పవని ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.

## కరీంనగర్ పాల డైరీ తరపున పుస్తె మట్టేలు అందజేత..

సైదాపూర్ జులై 5 (జనం సాక్షి)
సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామ కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుడు తిప్పని రమేష్ నిర్మల దంపతుల కూతురు ప్రవళిక వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించగా పాలకేంద్రం తరపున పుస్తె మట్టేలను అందజేశారు.ఈ సందర్భంగా పాలకేంద్రం నిర్వాహకులు అర్హులైన ప్రతి ఒక్కరు కరీంనగర్ డెయిరీ అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షుడు కానుగంటి శ్రీనివాస్,డెయిరీ సూపర్వైజర్ తొంట ప్రకాష్,డెయిరీ వెటర్నరీ అసిస్టెంట్ తిప్పని సురేష్,తిప్పని దేవేందర్,తిప్పని రాజయ్య,జక్కోజు సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.



# నీరక్షారాష్యత లేని గ్రామాలుగా మారాలి..

## 32 ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలి.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్..



గంభీరావుపేట జులై 05(జనం సాక్షి);
పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ ఆదివారం రోజు ముఖ్య అతిధిగా గంభీరావుపేట మండల కేంద్రానికి విచ్చేసి పాత్రికేయులతో మాట్లాడుతూ గో టు విలేజ్ 40 రోజులు విద్య ప్రాముఖ్యత కార్యక్రమం మాదిగ జాతిలో ఉన్న నీరక్షరాష్యత శాతన్ని తగ్గించి అందరూ చదువుకొని వర్గీకరణ ఫలాలు అందుకోవాలని కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును విజయవంతం చేసుకొని మంగళవారం రోజున ఎమ్మార్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా జారుకుపుకోవాలని ఈ కార్యక్రమం కు ఎమ్మార్పిఎస్ మరియు కృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలకు సహకరించిన వివిధ కుల సంఘాల పెద్దలను,నాయకులను,ప్రజా పతినిధులను, ముఖ్యంగా వికలాంగులను అందరిని ఆహ్వానించి అందరికి సమక్షంలో జెండా ఆవిష్కరించి గౌ "కృష్ణ మాదిగ చేసిన ఉద్యమాల ద్వార కేవలం మాదిగ సమాజానికి కాకుండా అందరి ఏ విధంగా మేలుజరిగిందో ఆరోగ్య శ్రీ, వికలాంగుల ,వితంతువుల, దయాలసిస్, ప్రతేక తెలంగాణ ఉద్యమానికి రెండు తెలుగు రాష్ట్రాల మాదిగ ప్రజల తో మద్దత్తు, ఎస్ సి డఎస్ టి చట్టానికి మరింత పటిష్టం గా మార్పడం, బి సి ఉద్యమానికి సంపూర్ణ మద్దత్తు తెలుపడం,ఇలా లెక్కలేనన్ని కార్యక్రమాలలో అయన సేవలు ఉన్నాయని 32 సంవత్సరాలనుండి కేవలం ఒక్క మాదిగ సామాజిక వర్గ పోరాటానికి పరిమితం కాకుండా సమాజంలో జరిగిన ప్రతి ఉద్యమానికి మద్దత్తు ఇస్తూ మరియు అన్యాయాలను ఎదురుకొంటూ సబ్బండా వర్గాలకు జనాభా ధమాషా ప్రకారం అన్ని రంగాలలో సామాజిక న్యాయం దక్కాల్సిందే అని చెప్పిన ఏకైక ఉద్యమ నాయకుడు కృష్ణ మాదిగ కావున ఆయన చేసిన సేవలు మాదిగ సమాజం తో పాటు సబ్బండా వర్గాలకు అందినవి కాబట్టి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో గంభీరావుపేట ఎమ్మార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి, మాజీ ప్రధానకార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, మాజీ ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్, శ్రీగాధ గ్రామశాఖ అధ్యక్షులు కత్తుల పెద్ద బాబు, దమ్మన్నపేట గ్రామశాఖ అధ్యక్షులు గుండెల్లి బాలరాజు, నాగంపేట్ గ్రామశాఖ అధ్యక్షులు పంగా బాలకృష్ణ,నాయకులు ఇరిగి పర్శరాములు,శనిగరపు శ్రీనివాస్, శనిగరపు చంద్రం, ఇరిగి బాబు, ఇరిగి దేవరాజు,శనిగరపు వెంకటేష్, బండమిది సతీష్, నర్మాల దేవరాజు తదితరులు పాల్గొన్నారు

### వారణాసి సీఎంపిఎఫ్ బోర్డు సమావేశంలో

# కార్మికుల హక్కుల కోసం బిఎంఎస్ గళం

## కీలక అంశాలపై యాజమాన్యాన్ని నిలదీసిన కె. లక్ష్మారెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :**
కేంద్ర గని భవిష్యనిధి సంస్థ (సీఎం పి ఎఫ్) బోర్డు సమావేశం వారణాసిలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) తరపున బోర్డు సభ్యులు కె. లక్ష్మారెడ్డి, ఆశిష్ మూర్తి పాల్గొని, దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికులు, పెన్షనర్ల ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సంక్షేమం, పెన్షన్ ఫండ్ భద్రత, పరిపాలనా పారదర్శకత, సేవల సరళీకరణ వంటి అంశాలపై బీఎంఎస్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించింది.
సమావేశంలో మొదటగా సీఎం పి ఎఫ్ పెన్షన్ ఫండ్ సుస్థిరత అంశాన్ని ప్రస్తావించిన బీఎంఎస్ ప్రతినిధులు, పెన్షన్ ఫండ్ భవిష్యత్తు భద్రత కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో నెలకొన్న జాప్యం లక్షలాది మంది కార్మికులు, పెన్షనర్లలో ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.
అనంతరం సీఎం పిఎఫ్కు పూర్తి స్థాయి (రెగ్యులర్) కమిషనర్‌ను వెంటనే నియమించాలని కోరారు. శాశ్వత కమిషనర్ లేకపోవడంతో అనేక కీలక పరిపాలనా నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని, దీనివల్ల సభ్యులకు అందాల్సిన సేవలు ప్రభావితమవుతున్నాయని వివరించారు.
ఉద్యోగులకు సీఎం పి ఎఫ్ అడ్వాన్స్‌ల మంజూరులో అనవసరమైన పత్రాల భారం తొలగించి, స్వీయ ధృవీకరణ ఆధారంగా అడ్వాన్స్‌లు మంజూరు చేసే విధానాన్ని అమలు చేయాలని బీఎంఎస్ ప్రతిపాదించింది. దీనివల్ల కార్మికులకు వేగంగా, సులభంగా సేవలు అందుతాయని అభిప్రాయపడింది.
అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 6.5 లక్షల మంది సీఎం పిఎఫ్ పెన్షనర్ల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేయాలని కోరింది. పెన్షన్ వివరాలు, జీవన్ ప్రమాణ్, ఫిర్యాదులు, చెల్లింపుల సమాచారం తదితర సేవలను ఒకే వేదికలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది.
సమావేశంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన అంశం సీఎం పి ఎఫ్ నిధులకు కస్టోడియన్‌గా విదేశీ బ్యాంకు అయిన డాయిచ్ బ్యాంక్ ను కొనసాగించడం. దీనిపై అధికారులు “ఇది చాలా కాలంగా కొనసాగుతున్న విధానమే” అని సమాధానం ఇవ్వగా, బీఎంఎస్ ప్రతినిధి కె. లక్ష్మారెడ్డి తీవ్రంగా స్పందించారు. ”చాలా కాలంగా కొనసాగుతోందనే కారణంతో అదే విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఏమిటి? ఈపీఎఫ్ వంటి భారతీయ సంస్థల నిధులు భారతీయ బ్యాంకుల ద్వారానే నిర్వహించబడు తున్నప్పుడు, సీఎం పి ఎఫ్ నిధులను మాత్రం విదేశీ బ్యాంకు కస్టడీలో ఉంచడానికి కారణం ఏమిటి? భారతీయ బ్యాంకుకు మార్చకుండా అడ్డుకునే నిబంధనలు ఏమైనా ఉన్నాయా?” అంటూ యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు.
ఈ ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయారని బీఎంఎస్ తెలిపింది. ఈ అంశంపై సమగ్ర సమీక్ష చేపట్టి, భారతీయ బ్యాంకులను కస్టోడియన్‌గా నియమించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.
అదే సమయంలో, ఈ కీలక అంశంపై సమావేశంలో పాల్గొన్న వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యాన్ని ప్రశ్నించడంలో ముందుకు రాకపోవడం విచారకరమని బీఎంఎస్ అభిప్రాయపడింది. కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ, పెన్షనర్ల సంక్షేమం, సీఎం పిఎఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని బీఎంఎస్ ప్రతినిధులు స్పష్టం చేశారని బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య తెలిపారు.

## జనగామ డివిజన్ ను వన్ టౌన్‌లో విలీనం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

**-సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**




రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ తో పాటు మరికొన్ని ప్రాంతాలను గోదావరిఖని రెండో టౌన్ నుంచి వన్ టౌన్ లో విలీనం చేసేందుకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, అందుకు కృషి చేసిన రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, గత కొన్ని సంవత్సరాలుగా సిపిఐ పక్షాన జనగామ ను వన్ టౌన్ లో కలపాలని గత మరియు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగిందని పేర్కొన్నారు. జనగామ డివిజన్ ప్రజలకు ఈ విలీనం వల్ల పరిపాలన పరంగా, పోలీసు స్టేషన్ పరిధిలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజల చిరకాల కోరికను నెరవేర్చి నందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిపిఐ స్వాగతిస్తుందని ఆయన తెలిపారు.

## రోడ్డుపై కేజీవిల్ ట్రాక్టర్ నడిపిస్తే కేసు నమోదు

### ప్రెస్ మీట్ లో ఎస్సై రవికిరణ్



**కథలాపూర్ జూలై 5( జనం సాక్షి )**
కథలాపూర్ మండలంలోని ఎస్సై రవి కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమైన సందర్భంలో కేజీ విల్ ట్రాక్టర్లు రోడ్లపై నడిపితే బిటి సి సి రోడ్లు ధ్వంసం అవుతాయని తెలిపారు టైర్లతో పొలాల వద్దకు వెళ్లి అక్కడే దమ్ము చక్రాలు అమర్చుకోవాలని లేకపోతే రబ్బరు తొడుగుతూ రోడ్లపైకి రావాలని సూచించారు దమ్ము చక్రాలతో రోడ్లపై రావడం వల్ల కోట్లాది రూపాయల ఖర్చు తో నిర్మిస్తున్న రోడ్లు గాడులు పడుతూ మార్జిన్లు దెబ్బతింటాయని గుంతలు ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తాయని చెప్పారు మైనర్లను డ్రైవర్లుగా నియమించుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారిని తప్పనిసరిగా డ్రైవర్గా నియమించుకోవాలని నిబంధనలు పాటించని యజమానులపై చర్యలు తప్పవని తెలిపారు ఎవరైనా రోడ్లపై కేజీవీలతో ట్రాక్టర్ నడిపిస్తే ఫోటో తీసి పంపించాలని కోరారు. రోడ్డుపై దమ్ము చక్రాల ట్రాక్టర్ నడిపితే ఎస్సై రవి కిరణ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## ఎడపల్లి గ్రామ కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షునిగా ఆకుల నర్సాగౌడ్

**ఎడపల్లి, జూలై 5 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి గ్రామ కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షునిగా ఆకుల నర్సా గౌడ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నేడు జరిగిన సమావేశంలో ఎడపల్లి గ్రామ కౌండిన్య గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా ఆకుల నర్సా గౌడ్, ఉపాధ్యక్షులుగా కేసరి రవిగౌడ్, ప్రదాన కార్యదర్శిగా కేసరి రమణాగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలోని గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకు నూతన కమిటీ కృషి చేస్తుందన్నారు. గౌడ సంఘం అభివృద్ధితో పాటు కులవృత్తిని కాపాడేందుకు నూతన కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## పెగడాపల్లిలో ఘనంగా బీరప్ప పండుగ

**బోధన్, జూలై 5 ( జనంసాక్షి ) :**



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలోనీ శ్రీ బీరప్ప మందిరంలో ఆదివారం కురుమ కులస్తులు కుల బాంధవులందరూ వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలను సిరి సంపదలను పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రతి సంవత్సరం శ్రీ బీరప్ప కామరతి దేవునికి నైవేద్యాలు సమర్పించుకోవడం ఆనవాయితీ. అందులో భాగంగా నేడు సైతం గ్రామంలోని శ్రీ బీరప్ప కామరతి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మేడి రవి, పోచగౌండ మల్లేష్, బీరయ్య, గంగాధర్, తిరుపతి, శ్రీకాంత్, రమేష్, గౌరాజీ రాజు, దేవ్ రాజ్, గంగాధర్, లక్ష్మణ్, నగేష్, అబ్బయ్య, గంగాధర్, సాయిలు కురుమ కుల బాంధవులు పాల్గొన్నారు.

### జాన్కంపేట్ లోఎస్ఐఆర్ ను పరిశీలించిన తహసీల్దార్

# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటు

**ఎడపల్లి, జూలై 5 ( జనంసాక్షి ) :**



ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో ఆదివారం ఎస్ఐఆర్ ను ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టిన ఎస్ఐఆర్ కేంద్రాన్ని మండల తహసీల్దార్ దత్తాద్రి పరిశీలించి గ్రామస్తులకు నాయకులు అందిస్తున్న సేవను ప్రశంసించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా ఉండేందుకే ఎస్ఐఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను నింపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బోగస్ ఓట్లను ఎరివేసేందుకు ఎస్ఐఆర్ ఎంతగానో దోహదపడుతుందని అయితే ఫారాలను నింపేటప్పుడు ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎస్ఐఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో పాటు యువకులు గ్రామస్తులకు తమ సహకారాన్ని అందించి ఎస్ఐఆర్ ఫారాలను నింపడం జరుగుతుందని తాళ్ల విజయ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



## టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అడ్డుకోవడం ఆక్షేపనీయం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కన్నేపల్లి పంపు హౌస్ సందర్శనకు వెళ్తున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ దమన నీతికి నిదర్శనం. యైటింక్లయిన్ కాలనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద టీబీజీకే ఎస్ శ్రేణుల నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఇందులో టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఆర్జీ టూ ఉపాధ్యక్షుడు అయిలీ శ్రీనివాస్ కేంద్ర నాయకులు శ్రీనివాస రెడ్డి చంద్రయ్య మామిడి తిరుపతి శశాంక్ నరేష్ సుమన్ తిరుపతి తిరుపతి చౌద శ్రీను రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని..
## జాన్కంపేట్ లో గ్రామ దేవతలకు జలాభిషేకం

ఎడపల్లి, జూలై 5 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో వర్షాలు బాగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు గోదావరి జిల్లాలతో గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, ఉప్ప సర్పంచ్ నీలం క్రిష్ణ, వార్డు మెంబర్లు ఆకారం సాయిలు, వెల్మల మురళి, అర్సపల్లి క్రాంతి, కోడెల లక్ష్మి, చిక్కెల జయంతి, విజయ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## గడ్కోల్‌లో గ్రామదేవతలకు గంగాజలంతో అభిషేకం

**సిరికొండ జూలై 05 (జనంసాక్షి):**
గడ్కోల్ గ్రామంలో ఆదివారం గ్రామదేవతలకు గంగాజలంతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామదేవతలకు గంగాజలంతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించుకుని గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలను విజయవంతం చేశారు.



## శివాలయ పరిసరాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం
## భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

**సదాశివనగర్, జూలై5 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో గల శివాలయ ఆవరణలో దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి ఆలయ పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేశారు. వర్షాకాలంలో పాములు, విషపురుగులు మరియు దోమలు వంటి వాటి సంచారం పెరిగే అవకాశం ఉండటంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు పరిశుభ్రమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆలయ పవిత్రతను కాపాడేందుకు గ్రామస్థులు, భక్తులు ఎల్లప్పుడూ సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రెండు గ్రామాలకు డబుల్ రోడ్డు మంజూరు..
### సీఎం,మంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**గన్నేరువరం, జులై 05 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలోని హన్మజీపల్లె ఎక్స్ రోడ్ నుండి గోపాల్ పూర్ గ్రామం వరకు అలాగే ఖాసీంపేట గ్రామ శివారులోని కట్టే మిషన్ నుండి పారువెల్ల మీదిగా ఇల్లంతకుంట మండలం జవారిపేట గ్రామం వరకు హైబ్రిడ్ అన్యూటీ మోడ్ పథకంలో డబుల్ రోడ్డు మంజూరు కాగా పరిపాలన అనుమతులు వచ్చిన సందర్భంగా రెండు గ్రామాల్లో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆకుల కవిత-సంతోష్, పారువెల్ల గ్రామ సర్పంచ్ యాళ్ళ లక్ష్మి - రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి,కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొంటి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జెల్ల రాజేశ్వరి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్గం మల్లేశం,మాజీ సర్పంచ్ సంగు దేవయ్య, మాజీ ఎంపీటీసీ బద్దం రామ్ రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, మాంకాల రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ లింగంపల్లి శ్రీకాంత్, సంగు వేణు, వార్డు సభ్యులు బండిపెల్లి సంతోష్,మండల సీనియర్ నాయకులు మార్గం మల్లేశం, కళ్ళెం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి.. డైరెక్టర్ (పా) ను కలిసిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ ప్రతినిధి బృందం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
భారత ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగిన సమావేశంలో సింగరేణి కార్మికులకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది.
ప్రధానంగా:సింగరేణి కార్మికుల సమస్యలను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని కోరారు. అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ గనుల్లో కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకుఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాచ్యుటీ, పీహెచ్డీ తదితర కార్మిక సంక్షేమ అంశాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 80 వేల మంది పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సిపిఆర్ఎంఎస్ (ఎన్ఈ)లో ఉన్న లోపాలను సరిదిద్ది మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 01-07-2026 నుండి అమలులోకి వచ్చిన 12వ వేతన ఒప్పందాన్ని త్వరితగతిన కమిటీ వేసి సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. సింగరేణి సి ఎం డి, డైరెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల గృహాలు, విద్య, వైద్యం,ఇతర సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. మంత్రిని కలిసిన బృందంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంగ్ జాతీయ సభ్యులు పులి రాజా రెడ్డి, మంద రమాకాంత్, ఎస్ ఎస్సిఎంకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు సాయివేని సతీష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## వారి ఆలోచన వృద్ధులకు కడుపు నింపుతుంది

**ముస్తాబాద్ జులై 05 (జనంసాక్షి)**
సమాజంలో ఒకరికొకరు సాయం చేసుకుని ఓపిక కూడా లేని కాలమిది. అలాంటి సమాజంలో ఆ తల్లులు చేతగాని వృద్ధులకు అంగవైకల్యంతో బాధపడుతున్న అభాగ్యుల కడుపు నింపుతూ ఆకలి బాధ నుంచి విముక్తులను చేస్తున్నారు. ఉపాధి వేటలో రెక్కలొచ్చిన కొడుకులు వలసలుగా వెళ్ళిపోతే వంట సైతం చేతగాని వృద్ధులకు అపర్ణ హస్తంగా మరి ఆకలిని తీర్చుతో అందరిలో అన్నపూర్ణంగా నిలుస్తున్నారు. సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన ఐదుగురు మహిళలు ఒక జట్టుగా ఏర్పడి గ్రామంలోని వృద్ధుల అంగవైకల్యం ఉన్న వారి ఆకలి తీరుస్తున్నారు దీంతో కొద్దిరోజుల నుండి గ్రామంలో వృద్దులు దివ్యాంగులు ఎవరు ఆకలితో అలమటించడం లేదు.

**(ఒక్కరి ఆలోచన నలుగురిని కదిలించింది.)**
గ్రామంలో వంట చేసుకుని ఓపిక లేక ఆకలవుతుంది అన్నం పెట్టండని అడగలేకపోయిన వృద్ధులకు అండగా మేమున్నామంటూ ఆ ఐదుగురు అయిన సావిత్రి, విజయలక్ష్మి, స్వరూప, పద్మ, విజయలు ముందుకు వచ్చారు. మొట్టమొదటగా సావిత్రి అనే మహిళకు వృద్ధులకు వంటవార్పు చేపట్టి ఆకలి తీర్చాలన్న ఆలోచన మిగతా నలుగురిని కదిలించింది గ్రామంలో చేపట్టి ఒంటరిగా ఉన్న కొంతమంది వృద్ధులను దివ్యాంగులను గుర్తించి తలా కొంత అప్పు చేసి రోజు ఉదయం సాయంత్రం వంట చేసి వడ్డించేవారు.

**(అన్నపూర్ణ ఫౌండేషన్ )**
గ్రామంలో కొంతమంది సాయంతో అన్నపూర్ణ ఫౌండేషన్ ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టి తామే వంట చేసి వృద్ధులకు వికలాంగులకు భోజనం అందిస్తున్నారు వీరిని జిల్లాలోని వివిధ గ్రామాల్లో మండలాల్లో ఉన్నవారు గుర్తించి బియ్యంతో పాటు ఇతర వంట సరుకులు వీరికి అందిస్తున్నారు మొదటగా రోజుకు 3000 రూపాయల ఖర్చయ్యేది ప్రస్తుత ఖర్చు ?5,000 చేరింది ఉదయం అల్పాహారం అందిస్తున్నారు. మధ్యాహ్నం సాయంత్రం వారికి భోజనం అందిలా చేస్తున్నారు నడవలేని స్థితిలో ఉన్నవారికి వారి ఇంటి వద్దకే ఆటో సాయంతో అల్పాహారం భోజనం పంపిస్తున్నారు. ఆ మహిళలు ఇంట్లో పనులు చేసుకుంటూనే సామాజిక బాధ్యతగా వారు ఈ కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నారు సమాజంలో ఉన్న ఆత్మగల్ల మనుషులు సేవా దృక్పథంతో ముందుకు వచ్చి వారికి అండగా నిలబడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ఆ మహిళలను పలువురు కొనియాడుతున్నారు.

